# రొమ్ము క్యాన్సర్ ట్రీట్మెంట్

## కీమోథెరపీ

నఫీజా ( పేరు మార్చబడింది), 45 సంవత్సరాల మహిళ, ఎడమ రొమ్ము క్యాన్సర్‌కు శస్త్రచికిత్స చేయించుకున్నారు. కీమోథెరపీ చేయించుకోవాలని ఆమె స్పెషలిస్టుకు ఆమెకు సలహా ఇచ్చారు. కీమోథెరపీ చేయించుకోవడం వల్ల ఏదైనా గణనీయమైన ప్రయోజనం ఉన్నదా అని ఆమె ఆశ్చర్య పడింది.

కీమోథెరపీ అంటే ఏమిటి?

కీమోథెరపీ అనేది యాంటీ క్యాన్సర్(సైటోటాక్సిక్) ఔషధాల యొక్క కాంబినేషన్ ఉపయోగించే చికిత్సా రూపం. రొమ్ము నుంచి రక్త ప్రవాహం లేదా శోషనాళ వ్యవస్థలోనికి విస్తరించే ఏవైనా క్యాన్సర్ కణాలను నాశనం చేయడమే దీని యొక్క లక్ష్యం. దీనిని సిస్టమిక్ చికిత్స అని అంటారు,శరీరం మొత్తం కూడా ఔషధాల ప్రభావానికి గురవుతుంది.

కీమోథెరపీ ఎందుకు ఇవ్వబడుతుంది?

కీమోథెరపీ ఇవ్వడానికి ముందు రొమ్ము క్యాన్సర్ యొక్క సైజు, క్యాన్సర్ యొక్క గ్రేడ్, లింఫ్నోడ్లు నిమగ్నం కావడం, రోగి యొక్క వయస్సు మరియు సాధారణ ఆరోగ్యం వంటివి పరిగణనలోకి తీసుకోబడతాయి.

ప్రాథమిక రొమ్ము క్యాన్సర్‌కు ఎప్పుడు కీమోథెరపీ ఇవ్వబడుతుంది?

ప్రాథమిక రొమ్ము క్యాన్సర్ అనేది రొమ్ము మరియు/లేదా చంకల కింద ఉండే లింఫ్ గ్రంధుల్లో ఉండే రొమ్ము క్యాన్సర్, ఇది శరీరంలోని ఇతర భాగాలకు వ్యాప్తి చెందదు.

చాలా సందర్భాల్లో, శస్త్రచికిత్స తరువాత మరియు రేడియోగ్రఫీ ముందు కీమోథెరపీ ఇవ్వబడుతుంది, అయితే ఇది రోగి యొక్క వ్యక్తిగత పరిస్థితులపై ఆధారపడుతుంది. దీనిని ఎడ్జువెంట్ కీమోథెరపీ అని పేర్కొంటారు. ఇది సాధారణంగా శస్త్రచికిత్స తరువాత మూడు నుంచి నాలుగు వారాలకు ప్రారంభం అవుతుంది,శస్త్రచికిత్స యొక్క దుష్ప్రభావాల నుంచి రికవర్ కావడానికి దేహానికి కొంత సమయం ఇవ్వబడుతుంది.

కొన్ని సందర్భాల్లో, శస్త్రచికిత్సకు ముందు - పెద్దగా కణిత యొక్క పరిమాణాన్ని తగ్గించి, రొమ్ము శస్త్రచికిత్స చేయడం సాధ్యం అయ్యేలా చేయడం కొరకు కీమోథెరపీ ఇవ్వబడుతుంది. దీనిని నియో ఎడ్జువెంట్ లేదా ప్రైమరీ కీమోథెరపీ అని అంటారు.


ద్వితీయ రొమ్ము క్యాన్సర్‌కు ఎప్పుడు కీమోథెరపీ ఇవ్వబడుతుంది?

సెకండరీ, లేదా మీటోస్టాటిక్, రొమ్ముక్యాన్సర్లో రొమ్ము క్యాన్సర్‌కణాలు రొమ్ముల నుంచి ఎముకలు లేదా ఊపిరితిత్తుల వంటి శరీరం యొక్క ఇతర భాగాలకు వ్యాప్తి చెందుతాయి.

సెకండరీ రొమ్ము క్యాన్సర్ యొక్క ఎదుగుదలను తగ్గించడం లేదా నియంత్రించడం కొరకు కీమోథెరపీ ఇవ్వబడుతుంది.

---

కీమోథెరపీ ఇవ్వడానికి ముందు స్థానికంగా అభివృద్ధి చెందిన ఎడమ రొమ్ము క్యాన్సర్




నియోఎడ్యువెంట్ కీమోథెరపీ యొక్క 8 సైకిల్స్ పూర్తి చేసిన తరువాత శస్త్రచికిత్సకు ముందు గైడ్ వైరును తెలియజేస్తున్న ఎడమ రొమ్ము మామ్మోగ్రామ్(సిసి వ్యూ)

నియోఎడ్యువెంట్ కీమోథెరపీ యొక్క 8 సైకిల్స్ పూర్తి చేసిన తరువాత శస్త్రచికిత్సకు ముందు గైడ్ వైరును తెలియజేస్తున్న ఎడమ రొమ్ము మామ్మోగ్రామ్(ఎమ్ఎల్‌వో వ్యూ)

గైడ్ వైర్ అసిస్టెడ్ వైడ్ లోకల్ కోత- క్యాన్సర్ యొక్క మధ్యలో వైరును చూపిస్తున్న ఎక్స్-రే యొక్క నమూనా

నియో ఎడ్జువెంట్ కీమోథెరపీ అనంతరం అంకోప్లాస్టిక్ రొమ్ము సంరక్షణ శస్త్రచికిత్స తరువాతపది రోజుల( పోస్ట్ ఆపరేటివ్ వ్యూ) ఎడమ రొమ్ము



Six months - Left Breast after Oncoplastic Breast conserving surgery following neo adjuvant chemotherapy

సౌజన్యం: కిమ్స్- ఉషాలక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్, హైద్రాబాద్

**[www.breastcancerindia.org](http://www.breastcancerindia.org)**

---

కీమోథెరపీని ఎవరు ఇవ్వాలి?

క్వాలిఫైడ్ మెడికల్ అంకాలజిస్టు ద్వారా కీమోథెరపీ ఇవ్వాలి.

కీమోథెరపీ ఎలా ఇవ్వబడుతుంది?

కీమోథెరపీ అనేక మార్గాల్లో ఇవ్వబడుతుంది. రొమ్ము క్యాన్సర్కు, సిరల ద్వారా లేదా ఛాతీలో చొప్పించబడ్డ ఒకపోర్ట్ ద్వారా సాధారణంగా ఔషధాలను ఇస్తారు.

కీమోథరపీ అనేది మూడు నుంచి నాలుగు వారాల విరామంతో సుమారు ఆరునెలలపాటు అందించే ఒక చికిత్సల శ్రేణి, వ్యక్తిగత పరిస్థితులను బట్టి ఇది మారవచ్చు. ప్రతి కీమోథెరపీ చికిత్స మధ్య కాలం ఏదైనా స్వల్పకాలిక దుష్ప్రభావాల నుంచి శరీరం రికవర్ కావడానికి దోహదపడుతుంది. కీమోథెరపీ యొక్క కచ్చితమైన రకం మరియు మోతాదు అనేది వ్యక్తిగత పరిస్థితికి తగ్గట్టుగా రూపొందించబడుతుంది.

కీమోథెరపీ కోసం ఆసుపత్రిలో ఉండాలా?

సాధారణంగా అవుట్పేషెంట్ ప్రాతిపదికను చికిత్స ఇవ్వబడుతుంది, రోగులు అదే రోజున ఇంటికి వెళ్లవచ్చు.

కీమోథెరపీ చేయించుకోవడం వల్ల ఎటువంటి ప్రయోజనం కలుగుతుంది?

కీమోథెరపీ యొక్క ప్రయోజనాలు వయస్సు, లింఫ్ నోడ్స్లిమగ్నం అయ్యారా, రొమ్ము క్యాన్సర్ యొక్క రకం, సైజు మరియు గ్రేడ్ వంటివాటితో సహా అనేక కారకాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని సమయాల్లో కీమోథెరపీ యొక్క ప్రయోజనాలు స్పష్టంగా ఉంటాయి. ఇతరుల్లో దీని యొక్క ప్రయోజనాలు తక్కువగా ఉంటాయి మరియు కీమోథెరపీ చేయాలా వద్దా నిర్ణయించుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. రోగిని సంప్రదించడం ద్వారా స్పెషలిస్ట్ లాభాలు అదేవిధంగా సంభావ్య దుష్ప్రభావాలను మదింపు చేస్తారు.

సీత( పేరు మార్చబడింది) 45 సంవత్సరాల మహిళ, రొమ్ము సంరక్షణ శస్త్రచికిత్స తరువాత కీమోథెరపీ చేయించుకున్నది, ఇప్పుడు అనేక దుష్ప్రభావాలను ఎదుర్కొంటోంది.

కీమోథెరపీ యొక్క స్వల్పకాలిక దుష్ప్రభావాలు ఏమిటి?

కీమోథెరపీ ఔషధాలు క్యాన్సర్ కణాలు విభజన చెంది, ఎదగడాన్ని నిలిపివేస్తాయి. కొన్ని ఆరోగ్యవంతమైన కణాలు సైతం విభజన చెంది, ఎదుగుతాయి, అందువల్ల అవి కూడా ప్రభావితం అవుతాయి, ఇవి దుష్ప్రభావాలను కలిగించడానికి కారణం అవుతాయి. ఆరోగ్యవంతమైన కణాలు తమకు తాము వేగంగా రికవర్ చేసుకుంటాయి, అదేవిధంగా దుష్ప్రభావాలు సైతం తాత్కాలికంగా ఉంటాయి. కీమోథెరపీ ప్రజలపై విభిన్నరకాల ప్రభావం చూపుతుంది. కొంతమంది వ్యక్తులకు చాలా స్వల్ప దుష్ప్రభావాలు ఉండవచ్చు, అదేవిదంగా ఇతరులకు ఇంకా ఎక్కువ ఉండవచ్చు. విభిన్న కీమోథెరపీ ఔషధాలకు విభిన్న దుష్ప్రభావాలుంటాయి. దిగువ కొన్ని సాధారణ దుష్ప్రభావాలు పేర్కొనబడ్డాయి

## వికారం మరియు వాంతులు

కీమోథెరపీ చేయించుకున్న వెంటనే లేదా కొన్నిగంటల తరువాత వికారం ప్రారంభం కావొచ్చు. ఇది అనేక గంటలపాటు లేదా అనేక రోజులపాటు ఉండవచ్చు. సాధారణంగా దీనిని యాంటీ సిక్నెస్(దీనిని యాంటీ ఎమిటిక్ అని కూడా అంటారు) ఔషధాల ద్వారా తగ్గించడం లేదా నియంత్రించడం చేయవచ్చు. కొంతమంది వ్యక్తులకు రిలాక్సేషన్ థెరపీ, హిప్నోసిస్ లేదా ఆక్యుపంచర్ వంటి అనుబంధ థెరపీలు ప్రభావశీలంగా ఉంటాయి.

## నోటిలో పుండ్లు

కొంతమందికి నోరు లేదా చిగుళ్లలో పుండ్లు, లేదా నోటి అల్సర్లు లేదా నోరు పొడిబారడం జరుగుతుంది, అందువల్ల చికిత్స సమయంలో నోటి యొక్క మంచి పరిశుభ్రత ఎంతో ముఖ్యమైనది. మృదువైన టూత్బ్రష్ ఉపయోగించడం అదేవిధంగా ఆల్కహాల్ లేని మౌత్ ఫ్రెషనర్లు ఉపయోగించడం, అలానే రెగ్యులర్గా నీటిని తాగడం ద్వారా నోటిని తేమగా ఉంచుకోవడం ముఖ్యం. దంతక్షయం లేదా చిగుళ్ళ వ్యాధి ఉన్నట్లయితే, దంతవైద్యుడిని సందర్శించడం ముఖ్యం, తద్వారా చికిత్స ప్రారంభం కావడానికి ముందు ఇటువంటి వాటిని నివారించుకోవచ్చు. కొంతమంది వ్యక్తులు కీమోథెరపీ సమయంలో రుచిని కోల్పోతారు, వారి నోటిలో లోహపు రుచి ఉన్న భావన అనిపిస్తుంది.

## జుట్టు కోల్పోవడం

జుట్టు రాలిపోవడం అనేది కీమోథెరఫీ యొక్క అత్యంత ప్రమాదకరమైన దుష్ప్రభావాల్లో ఒకటి. ఇది నెమ్మదిగా ప్రారంభం అవుతుంది, చికిత్స ప్రారంభించిన రెండు నుంచి మూడు వారాల్లో ప్రారంభం అవుతుంది, ఇది హటాత్తుగా కూడా ఉండవచ్చు. కనురెప్పల మరియు కనుబొమ్మలతో సహా శరీరంపై ఉండే మొత్తం జుట్టు రాలిపోవచ్చు. చికిత్స పూర్తయిన తరువాత జుట్టు తిరిగి పెరుగుతుంది. కొన్ని రకాల ఔషధాలు చాలా తక్కువమందిలో దీర్ఘకాలంపాటు జుట్టు నష్టం జరగడం నివేదించబడింది

## ఎముక మజ్జ తగ్గిపోవడం

కీమోథెరపీ ఎముక మజ్జపై( ఎముక లోపల ఉండే స్పాంజ్ వంటి మెటీరియల్) ప్రభావం చూపుతుంది, అంటే కొత్త రక్తకణాలు ఏర్పడే సామర్ధ్యం తగ్గిపోతుంది. కీమోథెరపీ కోర్సు చేయడానికి ప్రతిసారి, ముందుగా రక్త నమూనా తీసుకోబడుతుంది. ట్రీట్మెంట్ ఇవ్వడం కొరకు కణాల స్థాయి సురక్షిత అవధుల్లోనే ఉన్నదనే విషయాన్ని ధృవీకరించుకోవడం కొరకు ఇది దోహదపడుతుంది. కొన్నిసార్లు ట్రీట్మెంట్ పోస్ట్పోన్ చేసేంత వరకు రక్తకణాలు ప్రభావితం కావొచ్చు. రక్తకణాలు ఒకవారంలోగా తగినవిధంగా రికవర్ అవుతాయి మరియు మళ్లీ చికిత్స ప్రారంభించవచ్చు

కీమోథెరపీ వల్ల ముఖ్యంగా తెల్ల రక్తకణాలు ప్రభావితం అవుతాయి. సంక్రామ్యతలకు విరుద్ధంగా పోరాడటానికి ఇవి బాధ్యత వహిస్తాయి. తెల్లరక్తకణాలు ఎప్పుడు తక్కువగా ఉంటాయి మరియు సంక్రామ్యతను పరిహరించడానికి ప్రయత్నించడం కొరకు స్పెషలిస్టు సలహా ఇస్తాడు. కొన్నిసార్లు ఒక వ్యక్తి యొక్క తెల్లరక్తకణాలు మరీ తక్కువగా ఉన్నట్లయితే, లెవల్స్ బూస్ట్ చేయడం కొరకు G-CSF (గ్రాన్యులోసైట్- కాలనీ స్టిమ్యులేటింగ్ ఫ్యాక్టర్)అని పిలవబడే ఔషధం ఇంజెక్షన్ రూపంలో ఇవ్వబడుతుంది. దీనిని కీమోథెరపీ సైకిల్స్ అనంతరం ఇవ్వడం జరుగుతుంది. కీమోథెరపీ సమయంలో అధిక ఉష్ణోగ్రత( 38°Cపైన), అస్వస్థతగా ఉన్నట్లుగా అనిపించడం లేదా గొంతు నొప్పి వంటి ఏదైనా సంక్రామ్యత చిహ్నాలు కనిపించినట్లయితే, సాధ్యమైనంత త్వరగా స్పెషలిస్టుకు సమాచారం అందించడం చాలా ముఖ్యం. కీమోథెరపీ సమయంలో రక్తఫలకికల సంఖ్య తగ్గిపోతుంది కనుక (ఇవి రక్తం గడ్డకట్టడానికి సహాయపడతాయి), అందువల్ల చికిత్స చేసే సమయంలో తేలికగా కమిలిన గాయాలు ఏర్పడటం, ముక్కు నుంచి కారడం లేదా పళ్లు బ్రష్ చేసుకునేటప్పుడు చిగుళ్ల నుంచి కారడం వంటివి గమనించవచ్చు. ఈ లక్షణాల్లో వేటినైనా గమనించినట్లయితే వెంటనే స్పెషలిస్టుకు సమాచారం అందించాలి

## అలిసిపోవడం (అలసట)

చికిత్స సమయంలో అలసిపోవడం జరుగుతుంది. కొంతమంది వ్యక్తుల్లో కీమోథెరపీ అనంతరం ఎర్ర రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం వల్ల ఎనీమియా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. అలసిపోయినట్లుగా, శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండటం లేదా మగతగా ఉన్నట్లయితే, స్పెషలిస్టుకు నివేదించడం ముఖ్యం. ఎర్రరక్తకణాలు సాధారణంగా ఉన్నప్పటికీ కూడా, కొంతమంది అలసిపోయినట్లుగా ఉండవచ్చు. కొంతమంది వ్యక్తుల్లో తమ చికిత్స పూర్తి చేసిన తరువాత అనేక నెలలపాటు ఈ అలసట ఉన్నట్లుగా కనుగొనబడింది. చికిత్స వల్ల కొంతమంది ఏకాగ్రత నిలపడం లేదా తెలివిగా ఆలోచించే సామర్ధ్యంపై ప్రభావం కనపరిచినట్లుగా గుర్తించబడింది.

## కండ్లలో మంట మరియు ముక్కు కారడం

కీమోథెరపీలో ఉపయోగించే 5FU అనే ఔషధం వల్ల కళ్లు మండటం, నొప్పిగా ఉండటం అదేవిధంగా ముక్కు కారడం జరుగుతుంది. ఐ డ్రాప్లు మంటను తగ్గించవచ్చు. సాయం కొరకు స్పెషలిస్టు టీమ్ని అడగడం ఉత్తమం.

## డయేరియా

కొంతమందికి డయేరియా( విరేచనాలు) ఏర్పడవచ్చు అయితే ఔషధాల ద్వారా దీనిని నియంత్రించవచ్చు. డయేరియా తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే( 24గంటల కాలంలో నాలుగుసార్లు కంటే ఎక్కువగా ఉన్నట్లయితే) వైద్యుడికి రిపోర్ట్ చేయడం ముఖ్యం. డీహైడ్రేషన్ రాకుండా పరిహరించడం కొరకు ఎక్కువమొత్తంలో నీరు తాగాలి.

## మూత్ర సమస్యలు

కీమోథెరపీ సమయంలో ఎక్కువ మొత్తంలో నీరు తాగడం ముఖ్యం, ఎందుకంటే కొన్ని ఔషధాలు బ్లాడర్ యొక్క లైనింగ్కు చిరాకు కలిగిస్తాయి. మూత్రానికి వెళ్లినప్పుడు నొప్పి లేదా ఏదైనా చిరాకుగా ఉన్నట్లయితే, తక్షణం స్పెషలిస్టుకు చెప్పడం ముఖ్యం. మీ చికిత్స తరువాత కొన్ని ఔషధాలు 24 గంటల వరకు మీ మూత్రం యొక్క రంగు(ఎరుపు)లోనికి మారుస్తాయి. ఇది ప్రమాదకరమైనదే అయితే ఔషధం యొక్క సాధారణ దుష్ప్రభావమే.

## మోనోపాజ్ లక్షణాలు

కీమోథెరపీ వల్ల పీరియడ్స్ సక్రమంగా రాకపోవడం లేదా తాత్కాలికంగా, శాశ్వతంగా ఆగిపోవడం జరుగుతుంది, కొంతమంది మహిళలు మోనోపాజ్ లక్షణాలను సైతం అనుభూతి చెందవచ్చు. ఇందులో వేడి బొబ్బలు, లైంగాక వాంఛ తగ్గిపోవడం మరియు మూడ్ మారడం వంటివి ఉంటాయి. ఆస్ట్రోజన్( ముందస్తుగా మోనోపాజ్ రావడం వల్ల)స్థాయిలు తక్కువగా ఉండటం వల్ల ఆస్టియోపోరోసిస్ అభివృద్ధి చెందే ప్రమాదం పెరుగుతుంది.

కీమోథెరపీ యొక్క దీర్ఘకాలిక దుష్ప్రభావాలు ఏమిటి?

కీమోథెరపీ అండం అభివృద్ధి చెందడంపై ప్రభావం చూపించగలదు, అందువల్ల ఇది ఫెర్టిలిటీపై ప్రభావం చూపించవచ్చు. పిల్లలు కనే వయస్సు ఉన్న మహిళల కొరకు ఫెర్టిలిటీ అనేది ఒక సమస్య, చికిత్స ప్రారంభించడానికి ముందు దీనిని గురించి జాగ్రత్తగా పరిగణనలోకి తీసుకోవాలి. కొంతమంది మహిళల్లో రుతుచక్రం సక్రమంగా లేకపోవడం లేదా తాత్కాలికంగా ఆగిపోవడాన్ని గమనిస్తారు. ఇతరుల్లో ఇది శాశ్వతంగా ఆగిపోతుంది, ఇది శాశ్వత ఇన్ఫెర్టిలిటీని తెలియజేస్తుంది. రోగి తీసుకుంటున్న ఔషధాల తరం, ఇవ్వబడ్డ మోతాదు మరియు రోగి యొక్క వయస్సుపై ఇది ఆధారపడి ఉంటుంది. కీమోథెరపీ చికిత్స పూర్తయిన తరువాత, తిరిగి రుతుచక్రం సక్రమంగా వచ్చినా, 40 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలు తిరిగి పీరియడ్స్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

రొమ్ము క్యాన్సర్ చికిత్స ప్రారంభించిన తరువాత ఫెర్టిలిటీని సంరక్షించడం సాధ్యమైనా?

భారతదేశంలో, క్యాన్సర్తో బాధించబడుతున్న మహిళల్లో అధిక సంఖ్యాలు 40 సంవత్సరాలు మరియు ఇంకా తక్కువ వయస్సు కలిగినవారు, చికిత్స ప్రారంభించడానికి ముందు చికిత్స అందించే అంకాలజీ టీమ్ మరియు ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ నుంచి సవిస్తరమైన చర్చ మరియు కౌన్సిలింగ్ సెషన్లు ఎంతో ముఖ్యమైనవి. చికిత్స అందించే అంకాలజీ టీమ్ మరియు ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ యొక్క బహుళ విభాగ టీమ్ అప్రోచ్ ద్వారా ఫెర్టిలిటీని సంరక్షించవచ్చు.

గర్భధారణ సమయంలో కీమోథెరపీ ఇవ్వవచ్చా?

గర్భధారణ సమయంలో కీమోథెరపీ ఇవ్వవచ్చు, అయితే, మొదటి త్రైమాసికంగా దీని పరిహరించాలి, ఇది బిడ్డ పుట్టకతో వైకల్యతలతో పుట్టడం లేదా గర్భస్రావం కావడానికి దారితీయవచ్చు. రెండో మరియు మూడో త్రైమాసికంలో కీమోథెరపీ సాధారణంగా సురక్షితంగా ఉంటుంది. ఈ సమయంలో కీమోథెరపీ చేయించుకున్న చాలామంది మహిళలు ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిచ్చారు, అయితే తక్కువ బరువుతో బిడ్డ పుట్టడం లేదా నెలలు నిండకుండానే బిడ్డ పుట్టే చిన్నపాటి ప్రమాదాలుంటాయి. ఒకవేళ రోగి గర్భధారణ యొక్క చివరి దశలలో ఉన్నట్లయితే, బిడ్డ త్వరగా పుట్టేలా చేయడం ద్వారా, పుట్టినవెంటనే కీమోథెరపీ ప్రారంభించవచ్చు.

కీమోథెరపీ చేయించుకునే సమయంలో గర్భనిరోధకత్వం గురించి ఏమిటి?

హార్మోన్ సున్నితత్త్వం కలిగిన రొమ్ము క్యాన్సర్ ఉన్న మహిళలకు గర్భనిరోధక మాత్రలను సాధారణంగా రిఫారసు చేయబడవు, ఎందుకంటే రొమ్ము క్యాన్సర్ యొక్క హార్మోన్ స్టిములేషన్ యొక్క సంభావ్య ప్రమాదాలుంటాయి,

కీమోథెరపీ సమయంలో రుతుచక్రం సరిగ్గా లేకకపోయినా లేదా పూర్తిగా ఆగిపోయినా కూడా, గర్భనిరోధక విధానాలను ఉపయోగించడం ఎంతో ముఖ్యమైనవి. కీమోథెరపీ చేయించుకునే సమయంలో కండోమ్లు వంటి అడ్డంకి విధానం ఉపయోగించాలని సలహా ఇవ్వబడుతుంది, ఎందుకంటే కీమోథెరపీ ఔషధాలు మొత్తం దేహంపైనా మరియు దేహంలోని ద్రవాలపైనా ప్రభావం చూపుతాయి. మీ చికిత్స సమయంలో తమ సాధారణ లైంగిక జీవితాన్ని కొనసాగించవచ్చు, అయితే గర్భం ధరించాలని సలహా ఇవ్వబడదు.

రొమ్ము క్యాన్సర్కు చికిత్స చేయడంలో అనుబంధ చికిత్సలు సహాయపడతాయా?

కీమోథెరపీ యొక్క దుష్ప్రభావాలను ఎదుర్కొనడానికి అనుబంధ చికిత్సలు సహాయపడవచ్చనే విషయం చాలామందిలో రుజువైంది, దీనికి సంబంధించి ఎలాంటి అవసరమైన క్లినికల్ రుజువు లేకపోవడం లేదా వారు తీసుకొచ్చే 'ఫీల్ గుడ్ ఫ్యాక్టర్' లెక్కించడానికి దోహదపడేవి లేకపోవచ్చు. రిలాక్సేషన్, విజువలైజేషన్, ఆరోమాపథీ, రిఫ్లెక్సాలజీ, ధ్యానం మరియు హిప్నోథెరపీతో సహా అనేక కాంప్లిమెంటరీ థెరపీలున్నాయి.